దశలవారీగా అభివృద్ధి పనులు

పద్మశాలి టౌన్ షిప్‌లో కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్ ఈదమ్మ ఆలయం వద్ద కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి

మల్లాపూర్/ కాప్రా జనవరి 7 : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎమ్మెల్యే మంగళవారం కాప్రా డివిజన్ హస్తినాపురం కాలనీలో రూ.17 లక్షల వ్యయంతో కంపౌండ్ వాల్, ఆర్చ్‌కి కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, బీఆర్ఎస్ నాయకులు భైరి నవీన్‌గౌడ్, ఇంద్రయ్య, గిల్బర్ట్, రవీందర్‌రావు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో..

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డితో కలిసి కంపౌండ్ వాల్‌కి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్‌రెడ్డి, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, టౌన్ షిప్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, భరత్, చంద్రశేఖర్‌రెడ్డి, మురళి, గణేశ్‌శర్మ పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో..

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ ఈదమ్మ ఆలయం వద్ద రూ.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ స్రవంతి, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

డబ్బులు అడిగితే ఇవ్వద్దు

ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్‌కు డబ్బులు అడిగితే ఇవ్వద్దని కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ కోరారు. మంగళవారం పలుకాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్ 6795 దరఖాస్తులు రాగా.. 2383 వెరిఫికేషన్ అయ్యాయన్నారు. 23 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని, వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విఠల్ యాదవ్ పాల్గొన్నారు.

- రామంతాపూర్

భూములు కాపాడుతాం

జవహర్‌నగర్ : ప్రభుత్వ భూములు కాపాడి... ప్రజా అవసరాలకు కేటాయిస్తామని, జవహర్‌నగర్‌లోని సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసే కబ్జాదారులు జైలుకెళ్లడం తప్పదని తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు వీరేంద్రసాయి, రమేశ్, సిబ్బంది రవి, సాయి పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఓపెన్ జిమ్‌ను మంగళవారం చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి ప్రారంభించారు. కౌన్సిలర్ బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ శైలజాహరినాథ్, నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, లావణ్య గౌడ్, సంగీత, మాధవి, వేముల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయిస్తా

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఘట్‌కేసర్ పట్టణ జేఏసీ నాయకులు

ఘట్‌కేసర్ : ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులతో ఏర్పడిన జేఏసీ సభ్యులు మంగళవారం మాజీ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్ బిల్లులు, భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం, ఇండ్లు నిర్మించుకునేందుకు 60 గజాలివ్వాలని కోరారు. ఉప్పల్ జంక్షన్ నుంచి ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వరకు మెట్రోరైలును విస్తరించాలని కోరారు. స్పందించిన మాజీ మంత్రి ఆర్థికశాఖ, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని కోరారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. మల్లారెడ్డిని కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ సిరాజ్, న్యాయవాది కొమ్మిడి రాఘవరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, అఖిలపక్ష పార్టీల నాయకులు చింతల యాదయ్య, ఎన్.సబిత, జేఏసీ సభ్యులు ప్రమోద్ గుప్తా, విజయ్ గౌడ్, కమలాకర్, సదానంద్, అశోక్ గౌడ్ ఉన్నారు.

నోటు పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి

పేద విద్యార్థులకు అండగా ఉంటాం..

రామంతాపూర్ : పేద విద్యార్థులకు మధుర చారిటబుల్ ట్రస్టు సేవలందించడం అభినందనీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం హబ్సిగూడ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి బ్యాచ్‌కు ప్లేట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు సేవలందించడంలో ఆనందం ఉంటుందన్నారు. ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..26 ఏండ్లుగా మధుర చారిటబుల్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నామన్నారు. ఆర్థికంగా పైచదువులకు ట్రస్టు ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పసుల ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ కైలాస్‌పతిగౌడ్, సోమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి

లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చర్లపల్లి : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌కు చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారాక్ అర్హులకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లబ్ధిదారులు పథకాల ద్వారా ఆర్థికంగా ఎదుగాలని సూచించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, వివిధ విభాగాల అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, బొడిగె ప్రభుగౌడ్, మైలారం బాల్‌నర్సింహ, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, బంకు శ్రీను, పాండు ముదిరాజ్, శ్రీనివాస్, ఇక్బాల్, మల్లయ్య, వీరేశ్ పాల్గొన్నారు.

మల్లాపూర్ : పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆసరాగా ఉంటాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమణి, బొంతు శ్రీదేవితో కలిసి కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుచరిత, కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమణి, బొంతు శ్రీదేవి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదాయం పెంపునకు చర్యలు

పోచారం : పోచారం మున్సిపాలిటీ ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మున్సిపాలిటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కొత్తగా విలీనమైన గ్రామాల్లో ఇంటి, వ్యాపార సముదాయాలకు నంబర్లు తీసుకొని ఉండాలన్నారు. ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల, రాక్‌హుడ్ పాఠశాల రీ అసెస్మెంట్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి శిక్షణకు డిగ్రీ విద్యార్థులు

ఇంగ్లిష్ నైపుణ్యాల శిక్షణకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజు

నేరేడ్‌మెట్ : రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలోని డిగ్రీ కళాశాల గిరిజన విద్యార్థుల కొరకు తొలిసారిగా నిర్వహిస్తున్న ఇంగ్లిష్ భాషా నైపుణ్యాల శిక్షణా కార్యక్రమానికి మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ మొదటి సంవత్సరానికి చెందిన వి. వాణి, బీకాం మొదటి సంవత్సరం విద్యార్థినులు ఎంపికయ్యారని ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఈ. బ్రిజేశ్ తెలిపారు. శిక్షణకు జిల్లాకు ఇద్దరు ఎంపిక చేశారని రాష్ట్ర వ్యాప్తంగా 66మంది ఎంపిక చేశారన్నారు. మల్కాజిగిరి డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఇద్దరు ఎంపిక కావడం సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఐఎల్‌టీసీ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ వారు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు వారిని అభినందించి, అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని, ఇంగ్లీషు విశ్వభాషగా మారిందని, నైపుణ్యాలతో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై సమావేశం

నాయకులతో సమావేశమైన అధికారులు

మేడ్చల్ : రోడ్డు విస్తరణలో భాగంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై దళిత సంఘాల నాయకులతో అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ హనుమాన్ గౌడ్, సీఐ సత్యనారాయణ, టీపీవో రాధాకృష్ణా రెడ్డి సమావేశంలో పాల్గొని, విగ్రహం తొలగింపుపై చర్చించారు. రోడ్డు విస్తరణలో భాగంగా విగ్రహాన్ని వేరేచోటుకు మార్చడానికి సహకరించాలని కోరారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. అత్వెల్లిలో తొలగించిన విగ్రహానికి ఇంకా పెట్టలేదని, మొదట ఆ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించాలని కోరారు. అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి వేరేచోటికి మార్చకుండా అక్కడే వెనుకకు జరిపితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇందు కోసం అన్నివిధాలా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కౌన్సిలర్ జాకట దేవరాజ్, అత్వెల్లి దేవరాజ్, బేరి ఈశ్వర్, సత్యనారాయణ, నాగభూషణం, రాజు, బాబు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేస్తాం

మేడ్చల్ కలెక్టరేట్ : అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీలో రూ.6 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ జడ్పీహెచ్ఎస్ 2005-06 బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నిబంధనలు పాటించాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 : వాహనదారులు నిబంధనలు పాటించాలని కీసర ట్రాఫిక్ ఎస్సై నర్సింగ్‌రావు అన్నారు. కీసర మండల కేంద్రంలోని ప్రైవేట్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. కారు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై సోమనాథం, సిబ్బంది రవికుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రింగ్ రోడ్డులో స్పెషల్ డ్రైవ్

రామంతాపూర్, జనవరి 7 : ఉప్పల్ రింగ్‌రోడ్డులో మంగవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్ల డోర్ అద్దాలకు బ్లాక్ స్టిక్కర్స్ ఉన్న వాహనాలను ఆపి తొలగించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీమాధవి మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కారు అద్దాలకు బ్లాక్ స్టిక్కర్స్ వేయవద్దని సూచించారు. కార్యక్రమంలో పలువురు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

బాలల రక్షణకు సహకారం అందించాలి

ఆపరేషన్ స్మైల్ సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 : బాలల రక్షణ, భద్రతకు సహకారం అందించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు.కలెక్టరేట్‌లో మంగళవారం ఆపరేషన్ స్మైల్ సమావేశం వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 14 ఏండ్ల పిల్లలను కార్మికులు, భిక్షాటన, అక్రమ రవాణాల నుంచి కాపాడాలని, బాలబాలికల్లో వెలుగులు నింపాలని సూచించారు. బాలల చేత పనిచేయిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రామ్మోహన్, డీఎంహెచ్ఓ రాఘునాథస్వామి, పోలీస్, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.6.8 కోట్లు

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్ : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.6.8 కోట్లు కేటాయిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులందించిన సహకారంతో పచ్చదనం, పరిశుభ్రతలో నంబర్‌వన్‌గా నిలిచి మూడుసార్లు జాతీయ స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన పాలకవర్గ సభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో విలీనమైన పంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సీసీ రోడ్ల అభివృద్ధికి రూ.4.10 కోట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.1.2 కోట్లు, తాగునీటి పైపులైన్ నిర్మాణాలకు రూ.25 లక్షలు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు రూ.22 లక్షలు, సీసీరోడ్ల మరమ్మతులకు రూ.15 లక్షలు, వీధిదీపాలకు రూ.10 లక్షలు, శానిటేషన్ వాహనాల మరమ్మతులకు రూ.10 లక్షలు, ఇతర పనులనుగాను రూ.18 లక్షలు, లక్కి వైన్స్ నుంచి సాయి నికిత వెంచర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గాను రూ.50 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. సమావేశంలో వైస్ చైర్మన్ పి.మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, రమాదేవి మహిపాల్ గౌడ్, సంగీత ప్రభాకర్ రెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ, నస్రీన్ సుల్తానా, నాగజ్యోతి, శశికళ, మల్లేశ్, పద్మా రావు, నరేశ్‌యాదవ్, నర్సింగ్ రావు, రవీందర్, కో -ఆప్షన్ సభ్యులు అరుణ, షౌకత్, సురేందర్ రెడ్డి, ఏఈ రాకేశ్, మేనేజర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే మల్లారెడ్డి రాక

శామీర్‌పేట : మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ పర్యటనను జయప్రదం చేయాలని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్ కోరారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయదారుల సేవా సహకార సంఘం నూతన భవన ప్రారంభోత్సవానికి వారు బుధవారం ఉదయం 11 గంటలకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు, అధికారులు, రైతులు పెద్దసంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

CAUTION NOTICE

it is hereby informed to the General public that my client Bandela Pratap, S/o. B.Shantaiah owner of house premises bearing No. 8-167 (Old H.No. 5-830, 9-95) in Survey No. 494, 495 and 46 admeasuring Acc. 117 Sq.yards or 97.81 Sq.meteres, situated at Jyothi Colony, Balaji Nagar, Jawahar Nagar Municipality, Medchal-Malkajgiri District from D.Ravinder Reddy, S/o. D.Chandra Reddy for a valuable sale consideration under a notarized Agreement of sale with possession 23-02-2021 and since then my above named client was in continuous possession enjoyment of the above said property to the knowledge of one and all in the locality and recently my client came to know that the above named his vendor D.Ravinder Reddy, S/o. D.Chandra Reddy and one Suguna, W/o. Gangadhar colluded with each other and brought into the existence of some documents in-respect of above said property and trying to alienate the above said property to third parties by suppressing the sale deed executed by the said D.Ravinder Reddy, S/o. D.Chandra Reddy in favour of my client in-respect of above said property, as such I hereby warned the General public not to enter into any transactions with the above said property with the above said D.Ravinder Reddy, S/o. D.Chandra Reddy and one Suguna, W/o. Gangadhar without the knowledge and consent of my client and even in-spite of this caution notice if any person or persons deal with above said lands with the above said D.Ravinder Reddy, S/o. D.Chandra Reddy and one Suguna, W/o. Gangadhar it is their own risk.

Sd/- M/s S.J. RAMA KRISHNA, A.HUSSAIN, PARAMJITH SINGH, PINKI JHA, M.NAGASAHITH, Advocates
H.No. 48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal Circle and Mandal, GHMC, Medchal-Malkajgiri District,
Ph: 9440168144.

PUBLIC NOTICE (LOSS OF SALE DEED)

The General Public is hereby informed that my Client **Sri Matam Santhosh Kumar, S/o. Sri Matam Shankaraiah,** R/o. Bhavani Nagar, Saket Road, ECIL, Secunderabad, is the sole and absolute owner of H.No. 1-10-28/232/11/SP (PTIN No. 1010130760), on Plot No. 11 Southern Part, in Sy. Nos. 232, 234 to 237, admeasuring 100 Sq.Yards or 83.6 Sq.Mtrs, Out of 200 Sq.Yards having Plinth area of 100 Sft, with ACC Sheets, Situated at Kushaiguda, Kapra Village, Under GHMC Kapra Circle, Kapraa Mandal, Under Block No. 10, MM District, T.G.

My Client on 05.12.2024, while travelling from his Home at Bhavani Nagar (Saket Road) to ECIL, He had lost the Original Link document i.e., Regd. Sale Deed Document No. 5317/2019 dated 03.10.2019 which was registered in the office of the SRO, Kapra and not traced out.

Any person/s found the above said document, May kindly hand over to the undersigned and He/She will be awarded suitably. In case of any misuse of the above-mentioned document, He/She will be punishable under the Law of the Land.

Sd/- ADURTHI VENKATA APPA RAO
M.Com., B.L., LL.M., PGDCL&IPR
Advocate & Corporate Consultant
"PRAGNA" Centre for Legal Aid & Family Counselling Sree Nivaasam, Sai Enclave, YAPRAL, Secunderabad-500087
Mob: 9989011245

సంక్షేమానికే.. కో-ఆపరేటివ్ సొసైటీలు

సొసైటీ సేవలను వివరిస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి

శామీర్‌పేట : రైతు సంక్షేమానికి కో-ఆపరేటివ్ సొసైటీ దోహదపడుతుందని డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి అన్నారు. నాబార్డ్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం ఒరిస్సాకు చెందిన కో -ఆపరేటివ్ ఉన్నతాధికారులు బృందం శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘాన్ని సందర్శించారు. మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సొసైటీల ద్వారా రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువుల అందజేత, ధాన్యం కొనుగోలు, కూరగాయలు కొనుగోలుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలను గడిస్తున్నారన్నారు. ఒరిస్సాలో సొసైటీలను అభివృద్ధి పరిచి సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఒరిస్సా రాష్ట్ర కో- ఆపరేటివ్ ఉన్నతాధికారులు అడిషనల్ ఆర్‌సీఎస్ టీం లీడర్ భక్త బంధు సాహు, జేఆర్‌సీఎస్ కార్యదర్శి రుద్రప్రసాద్‌దాస్, జేఆర్‌సీఎస్‌లు బిశ్వ రంజన్ దాస్, తృప్తికల్యాణ్, కృష్ణ చంద్ర, డీఆర్‌సీఎస్‌లు డుక్యాతుడు, సుప్రియస్వైన్, అనంతకుమారి, రశ్మి లత, మమతరాణి, టీం సభ్యులు, శామీర్‌పేట సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, సీఈవో నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

పోచారం : ప్రేమజంట మరణానికి కారకుడైన చింటును కఠినంగా శిక్షించాలని బాధితుల బంధువులు మంగళవారం పోచారం పీఎస్ పరిధిలోని మక్తలో సాయంత్రం అతడి ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. లిఖిత మృతదేహాన్ని చింటు ఇంటి ఎదుట పెట్టి ఆందోళన చేయాలని ప్రయత్నించిన వారిని పోలీసులు చెదరగొట్టారు. బాధితులు రోడ్డుపై ఆందోళన చేసి నిందితుడికి మరణశిక్ష పడే విధంగా పోలీసులు ప్రయత్నించాలని కోరారు.